నమస్తే తెలంగాణ
నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
ఆదివారం 5 నవంబర్ 2023

| శాశ్వత న్యాయ వ్యవస్థను, జ్యూరీ విధానాన్ని ప్రవేశపెట్టినవారు? | సంచార న్యాయస్థానాలు, కోర్ట్ ఆఫ్ రికార్డ్‌లను ఏర్పాటు చేసినవారు? | మూడో పానిపట్టు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది? | మూడో పానిపట్టు యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది? |
|---|---|---|---|
| వారెన్ హేస్టింగ్స్ | కారన్ వాలీస్ | 1761 | పీష్వాలకు, అహ్మద్ షా అబ్దాలికి |

# ఒక చక్రీయ రాంబస్‌లోని వృత్తం, చతుర్భుజ వైశాల్యాల నిష్పత్తి ?

## రేఖాగణితం - Geometry

**29 అక్టోబర్ తరువాయి**

40. ఒక త్రిభుజ శీర్షాల నుండి ఎదుటి భుజాలకు గీచిన లంబరేఖల మిళిత బందువు (DIETCET-2008)
 1) అంతరవృత్త కేంద్రం
 2) పరివృత్త కేంద్రం
 3) గురుత్వ కేంద్రం
 4) లంబ కేంద్రం

**సమాధానము :**
 (4) లంబ కేంద్రం

41. అర్ధవృత్తంలోని కోణం (DIETCET-2007)
 1) $180^0$ 2) $270^0$
 3) $360^0$ 4) $90^0$

**సమాధానము :**
 (4) $90^0$

42. నిరూపణ గాని, వివరణ గాని అవసరం లేని సత్య ప్రవచనాలుగా రూపొందించబడ్డ వాటిని ఇలా పిలుస్తారు. (DSC II-2008)
 1) సిద్ధాంతాలు 2) నిర్వచిత పదాలు
 3) స్వీకృతాలు 4) అనిర్వచిత పదాలు

**సమాధానము :**
 (3) స్వీకృతాలు

43. క్రిందివానిలో బిందు సౌష్టవం గల సమతల పటం (DSC II-2008)
 1) చతుర్భుజం
 2) త్రిభుజం
 3) దీర్ఘ చతురస్రం
 4) సమలంబ చతుర్భుజం

**సమాధానము :**
 (3) దీర్ఘ చతురస్రం

44. ఒక చక్రీయ రాంబస్ నందలి వృత్తము మరియు చతుర్భుజ వైశాల్యాల నిష్పత్తి (DSC II-2008)
 1) 7:22 2) 22:7
 3) 11:7 4) 7:11

**సమాధానము :**
 (3) 11:7
రాంబస్ చక్రీయం అయిన అది చతురస్రం అగును
వైశాల్యాల నిష్పత్తి
$= \pi r^2 : a^2$
$= \pi\left(\sqrt{2}a/2\right)^2 : a^2$
$= (22/7)\times(2a^2/4) : a^2$
$= 11:7$

45. ఈ క్రింది ప్రవచనాలలో సత్యప్రవచనం (DSC II-2008)
 1) ప్రతి సమాంతర చతుర్భుజం ఒక దీర్ఘచతురస్రం
 2) ప్రతి దీర్ఘచతురస్రం ఒక సమాంతర చతుర్భుజం
 3) ప్రతి దీర్ఘ చతురస్రం ఒక సమ చతుర్భుజం
 4) ప్రతి చతురస్రం ఒక దీర్ఘ చతురస్రం

**సమాధానము :**
 (4) ప్రతి చతురస్రం ఒక దీర్ఘ చతురస్రం

46. ఒక చాపము తన ఏకాంతర వృత్తఖండంలో $45^0$ కోణం చేస్తుంది. అయిన ఆ చాపానికి అనురూపంగా ఉండే అధిక చాపము వద్ద చేయు కోణం (DSC II-2008)
 1) $270^0$ 2) $100^0$
 3) $50^0$ 4) $130^0$

**సమాధానము :**
 (1) $270^0$

47. ABCDసమాంతరచతుర్భుజంలో $\angle A, \angle B$ల కోణసమద్విఖండన రేఖల ఖండన బిందువు P అయిన $\angle APB$ విలువ డిగ్రీలలో (DSC II-2008)
 1) $65^0$ 2) $180^0$
 3) $45^0$ 4) $90^0$

**సమాధానము :**
 (4) $90^0$

48. $\Delta ABC$లో ABరేఖ D వరకు పొడిగించబడినది. BC=BE అయ్యేలా ACపై E బిందువు గుర్తించబడింది. BC=BE=AE అయిన $\angle DBE =$ (DSC II-2008)
 1) $3\angle ABC$ 2) $3\angle AEB$
 3) $3\angle C$ 4) $3\angle A$

**సమాధానము :**

49. $\Delta ABC$లో A,B,C ద్వారా వరుసగా BC,CA,AB లకు గీయబడిన సమాంతర రేఖలచే $\Delta PQR$ ఏర్పడింది. BC మరియు PRల మధ్య సంబంధం. (DSC II-2008)
 1) PR=1/4(BC) 2) BC=1/4(PR)
 3) PR=1/2(BC) 4) BC=1/2(PR)

**సమాధానము :**
 (4) BC=1/2(PR)

50. $\Delta ABC$లో AB=AC మరియు BCని P వరకు పొడిగించిన ఈ క్రింది వానిలో సత్యమైనది. (DSC II-2008)
 1) PB=PC 2) PB=AB
 3) PC>PB 4) PB>PC

**సమాధానము :**
 (4) PB>PC

51. సీత ఎడమ చెవి రింగు మరియు కుడి చేతి గాజులు (DSC II-2006)
 1) సర్వసమానాలు
 2) సరూపాలు
 3) సర్వసమానాలు మరియు సరూపాలు
 4) సమానాలు




**సమాధానము :**
 (2) సరూపాలు

52. $\Delta ABC$లో AB=BC=AC ఈ త్రిభుజంలో (DSC II-2006)
 1) O,G బిందువులు మాత్రమే ఏకీభవిస్తాయి
 2) O,G,S బిందువులు ఏకీభవిస్తాయి
 3) O,G,S,I బిందువులు ఏకీభవిస్తాయి
 4) సమానములు

**సమాధానము :**
 (3) O,G,S,I బిందువులు ఏకీభవిస్తాయి

53. ఒక గాజులో ఒక చెవిరింగును పరస్పరం ఒక బిందివు వద్ద అంతరంగా తాకునట్లు అమర్చిరి. అప్పుడు ఏర్పడిన పటం యొక్క సౌష్టవాక్షాల సంఖ్య (DSC II-2006)
 1) 2 2) 3
 3) అనంతం 4) 1

**సమాధానము :**
 (4) 1

54. ఒక వృత్త జ్యాకు లంబంగా ఉన్నట్టి వ్యాసము ఆ జ్యాను..... చేయును. (DSC II-2004)
 1) ఎటువంటి ఖండన చేయదు
 2) సమద్విఖండన
 3) ఖండన
 4) ద్విఖండన

**సమాధానము :**
 (2) సమద్విఖండన

55. క్యారంబోర్డు స్ట్రైకర్ కు గల సౌష్ఠవాక్షముల సంఖ్య (DSC II-2006)
 1) అనంతం 2) 1
 3) 2 4) 3

**సమాధానము :**
 (1) అనంతం

56. ABCD ఒక చతుర్భుజం $\angle A, \angle B$ల సమద్విఖండన రేఖల ఖండన బిందువు 'P' అయిన APB = (DSC II-2006)
 1) $\angle A = \angle B$
 2) $2[\angle C + \angle D] = \angle APB$
 3) $\angle C + \angle D = 2\angle APB$
 4) $\angle C + \angle D = \angle APB$

**సమాధానము :**
 (3) $\angle C + \angle D = 2\angle APB$

57. ఒక త్రిభుజం యొక్క రెండు బాహ్యకోణ సమద్విఖండన రేఖలు, మిగిలిన మూడవ అంతరకోణ సమద్విఖండన రేఖ యొక్క మిళిత బిందువు (DSC I-2003)
 1) అంతర కేంద్రం 2) లంబకేంద్రం
 3) బాహ్య కేంద్రం 4) గురుత్వ కేంద్రం

**సమాధానము :**
 (3) బాహ్యకేంద్రం

బీవీ రమణ
డైరెక్టర్, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్



| గాలిలోని కాలుష్యం | ప్రభావం (కలిగే వ్యాధులు) |
|---|---|
| కార్బన్‌డైఆక్సైడ్ | తలనొప్పి, వికారం, బద్ధకం |
| కార్బన్‌మోనాక్సైడ్ | శ్వాసక్రియలో ఆక్సిజన్ రవాణకు ఆటంకం, గుండె జబ్బులు |
| హైడ్రోజన్ ఫ్లోరైడ్ | శ్వాసకోశ, దంతవ్యాధులు |
| హైడ్రోజన్ సల్ఫేడ్ | పక్షవాతం, తలనొప్పి, శ్వాసకోశ వ్యాధులు |
| లెడ్ (సీసం) | మానసిక వ్యాధులు, రక్తహీనత, మూత్రపిండ వ్యాధులు |
| దుమ్ము, ధూళి | కండ్ల మంటలు, ఎలర్జీ, సిలికోసిస్ |
| ఓజోన్ | శ్వాసకోశ వ్యాధులు |
| హైడ్రోజన్‌సైనైడ్ | గొంతు ఎండిపోవడం |
| హైడ్రోజన్ క్లోరైడ్ | శ్వాసకోశ వ్యాధులు |
| పాదరసం | మినీమాటా |
| నూలు,టెక్స్‌టైల్ | వైట్ లంగ్ |
| పెట్రోలు బంకులు | తలనొప్పి, తల తిరగడం |
| రాతినార | ఆజ్‌బెస్టాసిస్ |
| పాస్ఫరస్ | ఫాసీజా |